

“శ్రీమతీ!” ఆఫీసుకి బయలుదేరేముందు మెల్లగా పిలిచాడు శ్రీయుత 'మూర్తి' జవాబుగా మనిషి రావాలి. శ్రీమతిని పిలిచినప్పుడు సమాధానం రాదు. కావలసిన మనిషే వస్తుంది.

“శ్రీమతీ” ఇంకొంచెం గట్టిగా పిలిచాడు. పిలిచి వాలికి నొక్కుకున్నాడు. అమ్మ తన గది ముందునుంచే అటు వెళ్ళింది. కావలసిన వాళ్ళకి పిలుపు అందనే అందదు. మధ్య మరెవరికో వినిపిస్తుంది.

అమ్మకి వినిపించేవుంటుంది అమ్మ నవ్వుతుంది. ఇలాటప్పుడు అమ్మ నవ్వితే తనకి బాగుండదు. చిన్నప్పటినుంచీ తన సంగతి బాగా ఎరిగివున్న అమ్మ ఇలాటప్పుడు ఎరగనివాణ్ణి చూసినట్టు చూస్తుంది. అలా చూస్తే అమ్మకి అర్థంకానిదేదో వున్నట్టు తను మొహం పెడతాడు—'నీకెందుకు నా గొడవ!' అన్నట్టు. కాని అమ్మ ఊరుకోదే! తన పిలుపు శ్రీమతికి అందిస్తుందొక్కోసారి. 'అబ్బాయి పిలుస్తున్నట్టుంది. వెళ్ళరా అమ్మా' అంటుంది. అది తన కిష్టముండదు. మధ్య అమ్మ ఎందుకో చెప్పడం! అమ్మ తెలీనట్టుండాలి. వినబడనట్టు ఊరుకోవాలి. ఎప్పుడూ ఇది మామూలే! తన పిలుపు శ్రీమతికి వినిపించదు. చిటికె - ఈల - చిన్న సవ్వడి - వీటితో తను పిలుస్తున్నట్టు శ్రీమతి గ్రహించదేం! వినిపించకేం? నటన?

“ఆ సమానం గదిలోకివచ్చి కూర్చుంటే బాగుండదండీ.”

అదేంటి! ఎందుకు బాగుండదు? తమ కోసమేగా ఆ గదిని రెండురోజుల కిందట ప్రత్యేకించినది. పిలవడంలో తప్పేముంది? తామిద్దరూ నవదంపతులు. పైవాళ్ళకి ఆమాత్రం ఇంగితజ్ఞానం వుండదూ, ఆ మాట తనంటే “ఎంతదూరంలో వున్నా మీ చిటికలూ, ఈలలూ వినిపిస్తాయిగాని వెంటనే పరుగెత్తుకు రావాలంటే ఎలా—సిగ్గేస్తుందండీ” శ్రీమతి సిగ్గుపడితే బుగ్గలు ఎఱ్ఱనై, చిరునవ్వు దాచుకోడానికి విఫలప్రయత్నం చేస్తాయి.

“ఈ పెద్దవాళ్ళంతా వాళ్ళ కాలంలో మనకంటే పడిచచ్చేవాళ్ళు తెలుసా” అంటాడు తను.

“మీరు మరీను” అంటుంది శ్రీమతి.

బొమ్మలద్వారా తను చిన్న కథలు చెప్తాడు. వాటికి రంగులు పెట్టి- నాన్నలూ పెదనాన్నలూ వాళ్ళవాళ్ళ భార్యల్ని కలుసుకోడానికి ఎలాటి సాహసాలు చేసుబోయి “విలన్”లుగా వున్న పెద్దవాళ్ళ చేతిలో పడిపోయేవారో చెప్తుంటాడు. శ్రీమతికి నవ్వొస్తుంది. శ్రీమతి నవ్వితే బుగ్గలు సొట్టలు పడతాయి. సొట్టలుదేరిన బుగ్గలు విచ్చిన గులాబీల్లావుంటాయి. గులాబీలంటే తనకిష్టం. గులాబీలను ఆఘ్రాణిస్తాడు. ముద్దుపెట్టుకుంటాడు. అందుకోసమే శ్రీమతి నవ్వు తనకి కావాలి!

'ఏంచేస్తున్నట్టు! ఇంకా రాదేం!'

“శ్రీమతీ” గట్టిగా పిలిచాడు...బాబిగాడు వీధిలోకి జారుకుంటున్నాడు వెధవ! తనని చూసి తక్కున ఆగిపోయాడు. మరోసారయితే కోపపడేవాడే గాని—“బాబిగా, వదినేంచేస్తోందిరా?” వాడు దెబ్బలు తప్పాయని సంతోషించాడు. “బట్టలకి సబ్బుపెడుతోంది,” అన్నాడు.

“నే నాఫీసుకి పోతున్నానని చెప్పు”

“అలాగే అన్నయ్యా” అని బాబిగాడు వీధిలోకి పోతున్నాడు, వదిన అడిగితే చెప్దామని కాబోలు!

“ఒరేయ్ బాబీ! ఎక్కడికిరా. ముందు వెళ్ళి నేనాఫీసుకి పోతున్నానని చెప్పి రారా”...అలాగే నంటూ బాబి లోపలికి వెళ్తూంటే అమ్మ ఎదురుగా వచ్చింది. బాబిగాడికేదో పని పురమాయించింది. అన్నయ్య ఫలానా పని చెప్పాడన్నాడు కాని “వెళ్ళరా...నే చెప్తాలేరా నాయనా! అమ్మాయి సబ్బు చేత్తో వుంది” అన్నది. అందుకే అమ్మకి తెలియకూడదనుకుంటాడు తను. అమ్మకి తను శ్రీమతిని పిలుస్తున్నట్టు అర్థంఅయింది. అర్థం అయినట్టు మాట్లాడితేనే తనకి బాగుండదు.

అమ్మకి తెలియదు! ఏమీ అర్థంకాదు!

“నువ్వే బూట్లు వేసుకున్నావా! పోనీలే, అదిదో పనిలోవుంది. నువ్వెళ్ళు నాయనా! నే చెప్తాలే!”

'అమ్మ ఇంత అమాయకురాలేంటి!'

“నా పెన్ను కనిపించడం లేదమ్మా” అలా అంటూనే జేబులో పెన్ను వెంట జేబులో దాచాడు మూర్తి.

“వెతుక్కోలేక పోయావే”

గొప్పఉపాయమే గాని తను ఆపని చెయ్య నక్కరలేదు.

“ఏమో! ఎవరు తీశారోగాని ఎక్కడా కనిపించలేదు”

“ఎవరు తీస్తార్రా బాబిగాడికి తెలుసు కదా తీస్తే కొడతావని. అమ్మాయి తీసిందేమో కనుక్కుంటా ముందు...” అంటూ అమ్మ వెళ్ళబోతోంది.

“ఎక్కడ పెట్టారో తీసినవాళ్ళకే తెలుస్తుంది. కనుక్కుంటే మట్టుకు మనకు దొరుకుతుందా?” అన్నాడు మూర్తి-అమ వినిపించే వ్యంగ్యం.

అబ్బ! అదేంటి! అమ్మ మళ్ళీ అలా నవ్వుతుంది!

“అమ్మాయి తీయలేదట్రా”— అ కేక.

“మరేమయింది. కొత్త చూడడా బద్ధకంగా! నే నాఫీసుకి పోతున్నా” ఇచ్చె మూర్తి.

“అమ్మాయ్! ఒక్కసారి వెళ్ళ అమ్మా. నువ్వెళ్ళకపోతే వాడి కాపె దొరకదులావుంది. ఆఫీసుకి ఎలావెళత మని!” అన్నది అమ్మ.

శ్రీమతికి కొంచెమైనా ఇంగిత జ్ఞ లేదేం! అమ్మకి తను పిలుస్తున్నట్టు తె వరకూ రాదు...శ్రీమతిని చూసేకుండా సుకి వెళ్తే ఏదోలా వుంటుంది. ఉదయం నుంచీ సాయంత్రంవరకూ కొన్ని యు ఎలాగా గడపాలి. వెళ్ళేముందు శ్రీమ మాట్లాడాలి. నవ్వించాలి. శ్రీమతి సిగ్గు తుంది. బుగ్గలు ఎఱ్ఱగులాబీలై సొట్టలు తాయి. తను...శ్రీమతి వచ్చింది వ మాటాడలేదు. చూస్తున్నాడు. తన మూర్తిముఖంలోకి చూడగానే శ్రీ నవ్వవచ్చినది. నవ్వుదాచుకొన్నది.



# తెలుగు వెలుగులు 13

...ని గంధర్వలోకం. ఆ లోకంలో "మధుర సుషమాసుధాగాన మంజువాటి." ...ంగులో ఒక వియోగగీతిక. ఆ వియోగ ...తిక పేరు దేవులపల్లి కృష్ణశాస్త్రి.

మూడు నాలుగు దశాబ్దాల క్రితం కృష్ణ ...శాస్త్రిగారి "కృష్ణపక్షం" సాహిత్య ...లోకంలో సంచలనం కలిగించింది. ...కవిత్వం అంటే ఇదే" అని అధునాతనులు ...కొందరికి తోస్తే, "కవిత్వం అంటే ఇదా?" అని ...నాతనులు నేలకు దించేశారు. ఈ భూమ్యా ...కాశాలమధ్య కృష్ణశాస్త్రిగారి విలక్షణ ...ంతో విహంగం "నవ్వి పోదురుగాక నాకేటి ...స్గ? నా యిచ్ఛయే గాక నాకేటి వెఱపు?" ...సై్వర విహారం చేసింది. అప్పటి యువ ...ంలోని వారందరో ఆయన భావప్రభా ...వానికి లోనయ్యారు. ఆయనలా కవిత్వం ...రాయాలనే కాదు, ఆయనలా కనబడా ...లని కూడా ప్రయత్నించేవారు. పాత ...కవిత్వంమీద తిరుగుబాటులా విచ్చలవిడిగా ...పెరిగిన జుట్టు, గ్లాస్గో పంచ, లాల్చీ, శాల్తీ ...టు, కళ్లకు కాటుక మొదలైన హంగు ...లతో రంగేళీలా తిరిగే ప్రతివాణ్ణీ, భావ ...కవిలా ఉన్నాడే అని జనం అనుకునేలా ...చేశారాయన. అలా తమను వేషభాషలలో

అనుకరించిన వారికే కాబోలు కృష్ణశాస్త్రి గారు వేళాకోళం చేస్తూ,

"మెరుగుకళ్లజోళ్లు, గిరజాలు. సరదాలు
భావకవికి లేని వేవిలేవు
కవితయందు దప్ప గట్టివా డన్నింట
విశ్వదాభిరామ వినురవేమ''

అని వ్రాశారు.

"దేవులపలి వంశమున దివులు పుట్టెని నేడు" అని చెళ్లపిళ్ల వారు ప్రస్తుతించిన కవి పండితులవంశంలో జన్మించారు కృష్ణశాస్త్రి గారు. ఇటు తెలుగుకవుల మెళకువలు. అటు ఆంగ్ల కవుల కాల్పనికవాదం రెండూ ఆకళించుకుని రచన సాగించారు. కుసుమ సుకుమారమైన పదజాలంతో, అంతకంటె సుకుమారంగా ఊహించిన భావజాలంతో ఇంద్రజాలం చేశారు. ప్రతిమాటకీ రంగు, రుచి, వాసన ఉంటాయని వారి సిద్ధాంతం. మాట మాటనీ సానబట్టి, మెరుగుపెట్టి మరీ వాడారు.

శాస్త్రిగారికవిత్వంలో వెన్నెలలు విరహవీణా తరళతరళ తంత్రీగతులతో చలిస్తాయి. ప్రాశీ సఖుడు పంపిన పల్లకీ, ప్రణయవల్లకిలా, ప్రపవధిరవసంతవల్లికలా, శక్రచాప వక్రరేఖలా, మధుస్వప్న శాఖలా ఉంటుంది. అంతరాంతరము దేవదేవుని అమృతవీణ కాగా, మాటకీర్తనం, మనికినర్తనం అవుతుంది. ఇలాంటి చిత్రమైన ప్రయోగాలు కొల్లలుగా చేశారు. అందమైన పువ్వుని రేకురేకునా తుంచివేస్తే, ఏమీ మిగలనట్లు, అప్పుడప్పుడు కృష్ణశాస్త్రి గారిసమాస సమాహార హారంలోని పదాలరేకులు విడదీస్తే ఏమీ మిగలదు. అలాచేసినవారు ఆయనది అర్థంలేని వ్యర్థకవిత్వమని ఆక్షేపించడం జరిగింది.

ఏదో అందని అందంకోసం, అగుపించని ప్రేయసికోసం, ఇంచుమించు ఆ ప్రేయసి మాదిరిగానే ఉండే భగవంతునికోసం కృష్ణశాస్త్రి గారు పడిన విరహవేదన కవిత్వమైంది. ఆయనకు కవితావస్తువుకంటె కవితాభావమే ముఖ్యం. ఏం చెబుతున్నామనే దానికంటె, ఎలా చెబుతున్నామనేది ప్రధానం. ఆకలి పాటలుపాడినా కాకలీస్వరంలోనే పాడారు. కాని శాస్త్రి గారికవిత్వంలో ఎంత ఆవేదన, అశాంతి, అసంతృప్తి కనిపిస్తాయో జీవితంలో ఆయన అంతరసికుడు, సౌమ్యుడు, హాస్యప్రియుడుగా కనిపిస్తారు. కవిత్వానికి సౌందర్యం, ధ్వని ముఖ్యమని ఒక సంప్ర...

...కాలం కోరుకున్నాడు. శాస్త్రిగారి సంభాషణకు కూడా ఈ అలంకారసూత్రం అన్వయిస్తుంది. వేదిక ఎక్కి మాట్లాడుతున్నా, వేదికదిగి మాట్లాడుతున్నా, రోజా పూల రెమ్మతో కొడుతున్నట్లు, పూసుస్తున్నారో పొగడుతున్నారో తెలియని విధంగా ఉంటుంది.

ఆయన కవితాధార ఎండిపోయినా, కవికుమారుడులా కనిపించడంమటుకు మానలేదు. తలగడలుగా ఉపయోగించడానికి చాలినన్ని రచనలు ఆయన చేయలేదు. కాని నవ్యసాహిత్యంలో వారికొక ప్రముఖస్థానం గడించి పెట్టడానికి ఆ వ్రాసినవి చాలు. ★

# నేను ఆఫీసుకి పోతున్నా!

...జాకెట్టుకి సబ్బుపట్టించాను. పిలిచా...'' అన్నది.

'ఎందుకుపిలిచావు' అన్నట్టు చూసింది ...తి ప్రశ్నార్థకంగా.

"నే నాఫీసుకి పోతున్నా'' అన్నాడు ...ర్తి.

'ఎందుకు పిలిచానో తెలియదా నీకు మాత్రం' అన్నట్టు దగ్గరికి చేరి శ్రీమతి జబ్బ పట్టుకుని వేలికి చుట్టుకుంటూ చూశాడు మూర్తి.

"మీకు అలవాటైపోయింది. చిన్నపిల్లలై పోతున్నారు" అన్నది శ్రీమతి.

"మరొకటిస్తే తయారయ్యే వరకూ ఇద్దరం చిన్నపిల్లలమే" మూర్తి శ్రీమతికళ్ళలోకి చూశాడు. శ్రీమతి విశాలమైన తన పెద్ద కళ్ళను పక్కకు తిప్పుకొని "పోండి" అన...ం. విచ్చిన గులాబీల్లా బుగ్గలు సొట్టలు దేరాయి. గులాబీలంటే తనకిష్టం.

గులాబీలను ఆఘ్రాణిస్తాడు.

గులాబీలను ముద్దు పెట్టుకుంటాడు. ★